సీరియల్ — చివుకుల పురుషోత్తం

(క్రిందటి సంచిక తరువాయి)

21 రాజేశ్వరి ఉదయాన్నే కాఫీ తాగి పేపరు చూస్తూ కూర్చున్నది. కమల తమ్ముళ్ళు రాము, ప్రసాద్ ఒకరి కంటె ఒకరు ముందు రాజేశ్వరి దగ్గరి కొద్దామని పరుగెత్తుతూ వచ్చారు. రామూకు వచ్చాలుగే శ్రుంటాయి. ప్రసాద్‌కు పదకొండు. రాము ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. ప్రసాద్ ఆరవ తరగతి చదువుతున్నాడు.

వారిని చూచి రాజేశ్వరి — "అరే! మెల్లగా నడవండి. ఏ మూ పాడావుడి?" అన్నది.

రాము — "అక్కా! నిన్ను అమ్మ అర్జెంటుగా రమ్మన్నది. కమలక్క కూడా రమ్మన్నది" అన్నాడు.

"వాన్నకూడా రమ్మన్నాడు" అన్నాడు ప్రసాద్.

"కమలక్క పెండ్లి సెట్ అయింది. ఇక పది రోజు లుంది. రా, అక్కా" అన్నాడు రాము.

రాజేశ్వరి చిదాలున లేచి బయలుదేరింది. ముగ్గురూ కమల ఇంటికి బయలుదేరారు.

దుర్గమ్మ రాజేశ్వరిని చూచి, "రా, అమ్మా, రా. మీ బాబాయి చేసేపన్నీ తెలివితక్కువ పనులే. పోయి పెండ్లి సంగతి మాట్లాడి రావయ్యా అంటే ఏకంగా ముహూర్తమే పెట్టించుకొని వచ్చాడు. పది రోజులు కూడా లేవు. వాళ్ళు—మగపెళ్ళి వాళ్ళు—తొందర పడతారు. మరి ఈయన కాలోచన ఉండద్దూ? పది రోజులలో అత పెళ్ళి వారు పెండ్లి పనులు చేసుకోగలరా! ఇదమ్మా ఈయన తోటి అవస్థ. ఏ పనికి పంపినా ఇంతే. ఈ పెండ్లి ఎలా అవుతుందో, నే నెలా బయట పడుతానో?" అంటూ ధారగా మాట్లాడుకొంటూ పోతున్నది.

దూరంగా కాఫీ లోటా పట్టుకొని రఘురామయ్య కళ్ళార్పుకుంటూ దుర్గమ్మ వంకా, రాజేశ్వరి వంకా చూస్తున్నాడు.

రాజేశ్వరి అంది: "ఏం ఫర్వాలేదు లెండి. చేతిలో డబ్బుంటే సరి. ఈ రోజుల్లో అన్నీ రెడీగానే దొరుకుతున్నాయి గదా? అన్నీ టక టక తెప్పించవచ్చు."

"నా తల్లే! ఆ మాత్రం ధైర్యం ఇచ్చే వారి కొంపలో ఉంటే గదా! కమల మన స్వంత తోబుట్టువనుకో. ఇంట్లో మగ దక్షత లేదు. ఇంటికీ, బయటికీ నేనే చావాలి. కమలేమో పెళ్ళికూతురాయె. నీమల వాళ్ళ నాన్నకు ఉపాధి తెలివితేటలే. ఇక ఆ కుర్ర నాగన్నలంటే వాళ్ళవల్ల ఏం అవుతుంది — అడ్డాలు తగలడం తప్ప? వెన కద్దేవా ఇంటి పనులు పడితే నా అన్న వచ్చేవాడు. వాడేమో నియ్యకు ఉయ్యె. అందుకని, రాజేశ్వరమ్మా, నీవే ఈ పెండ్లిని జరిపించాలి. నీ స్నేహితురాలి నొక ఇంటివాన్ని చేయాలి! ఈ పది రోజులూ నీవు మా ఇంట్లోనే ఉండు. నీమమ్మా, ఏం అనుకోవుగదా?" అన్నది దుర్గమ్మ.

"ఎంతమా టన్నారు, పిన్నిగారూ! కమల పెళ్ళికి నేను చేయగలిగిం దంతా చేస్తాను. ఎలాగూ మాకు సెలవులే గదా? నా కీ పనులేమీ తెలియవు. మీరు ఎలా చెబితే అలా నడుచుకుంటాను."

"సంతోషం, అమ్మా! నీవు చాలా మంచిదానివని నాకు తెలుసు" అంటూ ఆ రోజంతా పాడావుడిగా మొగుడి మీద కేకలు వేస్తూ, ఆందోళన పడుతూ ఒక్క పనిని చేయలేకపోయింది దుర్గమ్మ.

రాత్రికి కమల, రాజేశ్వరి, దుర్గమ్మ కూర్చుని ఒక టైమ్‌టేబుల్ తయారు చేశారు, ఏ రోజు ఏయే పనులు చేయాలోనని. రఘురామయ్య అన్నింటికీ కండ్లు అప్పగించి చూస్తున్నాడు. సాయంకాలం కాగానే రఘురామయ్య యథాప్రకారం పేటకు బయలుదేరుతుంటే దుర్గమ్మ ఆయన్ను పట్టుకొని వాలుగు రుపీదించి ఇంట్లో ఉంచింది.

మరునాడు ఉదయం ఆరు గంటలకే రామూను పంపింది దుర్గమ్మ, రాజేశ్వరి ఇంటికి. రామూ వచ్చి "అమ్మ పిలుస్తున్నది. రా"మన్నాడు. రాజేశ్వరి దుర్గమ్మ ఇంటికెళ్ళి దుర్గమ్మ ఇచ్చిన టిఫిన్, కాఫీ సేవించింది.

"చూడమ్మా! రాత్రి అంతా కూర్చుని లిస్టు తయారు చేశాను. ఈ కాగితంలో ఉన్న జాబితా ప్రకారం పిల్లర పనులు ముందు తెచ్చి పనేసుకొని బాగుచేయించుకోవాలి. అందుకని నీవు ఆయన్ను తీసుకొని పిల్లర కొట్టు కెళ్ళి సామాన్లు తీసుకుని రావాలి" అంటూ దుర్గమ్మ రాజేశ్వరి చేతిలో రెండు కాగితాలు పెట్టి, వెయ్యి రూపాయలు తెక్కపెట్టి ఇచ్చింది.

"అమ్మాయీ, జాగ్రత్త! ఆయన ఊరికే వెంట వస్తాడు. ఆ మాటికలూ, ధరలూ ఆయన కొప్పజెప్పి కంటె కొంచ గుండమే. జాగ్రత్త" అన్నది దుర్గమ్మ.

రాజేశ్వరి లిస్టు కాగితాలూ, డబ్బూ పర్సులో పెట్టుకొని బయలుదేరింది. వెనకగా రఘురామయ్య అయిదారు గోనాలు కట్టుగా కట్టుకొని, ఆ కట్టను చంకను పెట్టుకొని మెల్లగా రాజేశ్వరిని అనుసరించి నడుస్తున్నాడు.

రాజేశ్వరికి దుర్గమ్మ రఘురామయ్య నంత అన్యాయంగా మాట్లాడడం నచ్చలేదు. శుభ్రంగా టీచర్ ఉద్యోగం చేస్తున్న వ్యక్తిని పట్టుకొని మరీ అన్యాయంగా మాట్లాడుతున్నదనుకొని రఘురామయ్యలో అన్నది: "బాబాయిగారూ, ఏ కొట్లో కెళదాము?"

రఘురామయ్య శూన్యంగా రాజేశ్వరి ముఖంలోకి చూస్తూ ఉండిపోయాడు.

ఈ వ్యక్తి టీచర్ ఉద్యోగం ఎలా చెయ్యగలుగుతున్నాడని ఆశ్చర్యపోయింది. మళ్ళీ అడిగింది: "ఏ కొట్లో కెళదాం?"

రఘురామయ్య అర్థంచేసుకొన్నాడు ప్రశ్నను. "ఏ కొట్లోకా? దేవిలోకి నా పలే" అన్నాడు.

రాజేశ్వరి ఆశ్చర్యంగా— "అదేమిటి, బాబాయిగారూ! మీరు వాడికగా ఏ కొట్లో పనుపులు తెచ్చుకుంటూంటారు?"

"ఏమో? నాకు తెలియదు."

"ఏమో? నాకు తెలియదు."

రాజేశ్వరి ఇంకా ఆశ్చర్యంగా, "మీరు బజారు సామానులు తేరా?" అని అడిగింది.

"లేదమ్మా. పదిహేను సంవత్సరాలైంది, చిల్లర కొట్టుకు పోయి."

రాజేశ్వరి వింతగా ఆతణ్ణి చూస్తూ నక్కగా మౌనంగా నడుస్తున్నది.

రఘురామయ్య అలాగే నడుస్తున్నాడు.

"అమ్మా ..."

"ఏమిటి, బాబాయిగారూ?"

"రెండు రూపాయలు ..."

"రెండు రూపాయు లేమిటి, బాబాయిగారూ?"

"... ... ... "

"చెప్పండి, బాబాయిగారూ!"

"ఒక్క రూపాయిన్నర ఇయ్యమ్మా ... ఇక్కడ బీడీ బంకులో ఇవ్వాలి. చాల [illegible] రాయి. నా కిచ్చినట్లు రాయకేం?" అన్నాడు సిగ్గుగా రఘురామయ్య.

రఘురామయ్య ప్రతి మాటా రాజేశ్వరి కాశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఇన్నేళ్ళుగా ఆయనను గురించి దుర్గమ్మ వ్యాఖ్యానం వింటున్నా, ఆయనతో మాట్లాడడం ఇదే మొదలు రాజేశ్వరికి.

చటుక్కున జ్ఞాపకం వచ్చింది — కమల, ఈయన కలిసి కమిషన్ కొట్టడం.

"అలాగే, బాబాయిగారూ" అంటూ తన పర్సులోని డబ్బులు రూపాయిన్నర ఇచ్చింది.

"తెక్కలో రాయమ్మా. బియ్యం ధరలో కలిపి రాయి" అంటూ డబ్బు పట్టుకొని దగ్గరే ఉన్న బంకు దగ్గరి కెళ్ళాడు.

బంకువాడు పెద్దగా అన్నాడు: "పంతులూ! ఇక నీ కప్పివ్వ నయ్యా. రూపాయి పావలా అప్పు పెట్టావు. ఎన్నా ళ్ళాగాలి? డబ్బివ్వవు. బేరానికి రావు."

మౌనంగా రఘురామయ్య రూపాయిన్నర వాడి చేతిలో పెట్టి, "మిగతా దానికి సిగరెట్లియ్యి" అన్నాడు.

బంకువాడిచ్చిన సిగరెట్లు తీసుకొని, అందులో ఒకటి ముట్టించి గట్టిగా పీల్చి, రెండు క్షణాలు ఏదో లోకంలో విహరించినట్లుగా నిలబడి తరవాత హడావిడిగా రాజేశ్వరి దగ్గరి కొచ్చి, "పదమ్మా, పద" అంటూ మౌనంగా నడుస్తున్నాడు రఘురామయ్య రాజేశ్వరి వెంట.

రాజేశ్వరికి ఒక్క క్షణం జారి కలిగింది రఘురామయ్య మీద, చిల్లర డబ్బులకు భార్యను మోసగించినందుకు. అయినా, పిల్లా పీచూ కలిగి ఈ సిగరెట్ల అలవా టేమిటి? రఘురామయ్య మీద అసహ్యం కలిగింది రాజేశ్వరికి.

రాజేశ్వరి తను సరుకులు తెచ్చే కొట్లో కెళ్ళింది. లిస్టు షావుకారు చేతి కిచ్చింది. షావుకారు హుషారుగా లిస్టులోని సామాన్లన్నీ తూచి జాగ్రత్తగా పొట్లాలు కట్టించాడు. రఘురామయ్య నిర్విచారంగా దగ్గర ఉన్న సిగరెట్లు ఒక్కొటి వెంటవెంటనే తగలేశాడు. సామాన్లు తీసుకొన్నంతసేపూ ఒక కుర్చీలో కూర్చుని బజార్లో పచ్చే పోయే వాళ్ళ వంక చూస్తూ కూర్చున్నాడు.

రాజేశ్వరి తనచేతా పట్టనట్లు కూర్చున్న రఘురామయ్యను అసహ్యంగా చూచింది. పదకొండు గంటల ప్రాంతంలో సామాన్లన్నీ రెండు రిక్షాలపైన పెట్టించింది. షావుకారుకు డబ్బిచ్చేటప్పుడు రఘురామయ్య ఆశగా రాజేశ్వరి వంక చూచాడు. రాజేశ్వరి కండ్లలోని అసహ్యాన్నీ, చిరాకునూ గమనించి ఇంక మౌనంగా నర్దుకొని రిక్షాలో కూర్చున్నాడు.

రాజేశ్వరి రిక్షాలో కూర్చు సామాన్లన్నీ ఇంటికి తెచ్చింది. దుర్గమ్మ — పిల్లలు, రిక్షా వాళ్ళ సాయంతో సామాన్లన్నీ దింపుకొంది. రాజేశ్వరి దుర్గమ్మకు మిగిలిన డబ్బులూ, లిస్టులూ ఇచ్చింది.

పెండ్లి పనులు హడావిడిగా జరిగిపోతున్నాయి — వడియాలు, అప్పడాలు తయారుచేయడం, ఇల్లు బాగుచేసి పనులు కుంకుమలు పెట్టడం, వస్త్రాలు బాగుచేయించడం వగైరా.

దుర్గమ్మ, కమల, నిమలలు బజారు కెళ్ళి చీరలు, వస్త్రాలు కొన్నారు. వారం రోజులలో దుర్గమ్మకూ, రాజేశ్వరికీ బాగా స్నేహం కలిసింది. రాజేశ్వరి అంటే దుర్గమ్మ ప్రాణం పెడుతుంది. రాజేశ్వరి సహకారం లేకుంటే తన పెండ్లి పనులు చేసుకోలేక పెండ్లినే అన్యవ్యస్తంగా నగుబాటు సంచుగాచేసి ఉండేదన్నేమో అని ఎన్నోసార్లు చెప్పుకున్నది దుర్గమ్మ రాజేశ్వరికి.

రాజేశ్వరి కూడా దుర్గమ్మ నోటి దురుసు కొద్దిగా కష్టం కలిగించినప్పటికీ ఒక స్త్రీ ఏ సహాయం లేకుండా కుటుంబాన్ని నడుపుకొని రావడాన్ని మెచ్చుకొంది.

రేపు పెండ్లి అనగా రాజేశ్వరి మధ్యాహ్నం దుర్గమ్మ ఇంట్లో భోజనం చేసుకొని వచ్చి తన ఇంట్లో నడుం వాల్చుకుంది.

ఇంతలో రఘురామయ్య ఛంకలో ఒక నీలిరంగు పాకెట్టును పెట్టుకొని రాజేశ్వరి ఇంట్లో కొచ్చాడు.

రాజేశ్వరి రఘురామయ్యను ఆదరంగా ఆహ్వానించింది. రఘురామయ్య కుర్చీలో కూర్చున్నాడు. రఘురామయ్య ఏదో మొహమాటంగా ఉన్నట్లు గ్రహించింది రాజేశ్వరి.

"ఏం, బాబాయిగారూ! ఏమన్నా పని ఉందా?"

"అమ్మా! పెద్ద పనేం లేదనుకో" అంటూ చేతిలోని నీలం పాకెట్టును ఒళ్ళో పెట్టుకొని, చొక్కా కింది జనియను జేబునుండి రెండు రూపాయ కాగితాలు తీసి, "తీసుకో, అమ్మా" అని ఇవ్వబోయాడు.

రాజేశ్వరి నొచ్చుకుంటూ, "బాబాయిగారూ! ఉంచండి. ఇవి తిరిగీ ఇవ్వకపోతేనేం?" అన్నది.

"అమ్మా! అంత మాట అనకు" అంటూ చేతిలోని రూపాయి కాగితాలు రాజేశ్వరి తీసుకోనేట్లు కనబడక పోగా వాటిని టేబుల్ మీద పెట్టాడు.

రాజేశ్వరికి జాలి కలిగింది—పాపం, ఈ పిచ్చాయన డబ్బు అడిగి నందుకు తను అసహ్యించుకోవడం జ్ఞాపకంవచ్చి.

"అమ్మా! ఆ బంకువాడు నెలనుండీ నా ప్రాణం తీస్తున్నాడు, ఆ రూపాయి పావలా ఇయ్యమని. ఇప్పుడీ పెండ్లి కదా? వా డింటికే వచ్చి గోలచేస్తే అది ఇంకా గోల చేస్తుంది. నలుగురిలో పరువు పోతుందని అడిగా నమ్మా. ఏమనుకోకు. ఏమిటో వెధవది ఈ సిగరెట్లు అలవా టలాంటి దమ్మా. అప్పటికీ మానేశాను. అయినా, అప్పుడప్పుడు ప్రాణం పీకుతుంటుంది" అన్నాడు రఘురామయ్య బిడియంగా.

చటుక్కున రాజేశ్వరికి తట్టింది. ఈ డబ్బులు కూడా ఏదో కమిషన్ బాపతు అయి ఉంటుందని అనుకొంది.

"బాబాయిగారూ! ఈ డబ్బు లెక్కడివి?"

రఘురామయ్య సిగ్గుగా — "కమల ఇచ్చింది" అన్నాడు.

జరిగిన కథ

★

కళాశాల విద్యార్థి ఈశ్వరరావు భగ్న ప్రేమికుడు. ఆత్మహత్య చేసుకొన్నాడు. ఇందుకు అదే కళాశాల విద్యార్థిని రాజేశ్వరి బాధ్యురాలని అపోహపడ్డారు విద్యార్థులు. రాజేశ్వరి ఇంటిమీద దాడి జరిపారు. యౌవనంలో దగాపడినది రాజేశ్వరి తల్లి తులసమ్మ. మగజాతి పట్ల రాజేశ్వరి ద్వేషం పెంచుకొనడానికి అది కారణమైంది. విద్యార్థుల దండయాత్ర నుంచి రాజేశ్వరిని, తులసమ్మను కాపాడాడు పోలీసు సూపరింటెండెంటు రాజారాం. రాజేశ్వరికి పెళ్ళి చేయడానికి తులసమ్మ తాపత్రయ పడుతున్నది. తల్లి జీవితం సరిదిద్దాలని రాజేశ్వరి సంకల్పించింది దుండగులు దొరనప్పుడు బేయబూనితే, అందరికీ జీవితంలో మరనలేని పాఠం నేర్పింది రాజేశ్వరి తనకోసం వచ్చిన రెండవ పెళ్ళి సంబంధం విషయంలో—తల్లి జీవితంలో పడిన కష్టాలను వివరిస్తూ, ఆమెను వివాహమాడ, ప్రేమను, శాంతిని, సౌఖ్యాన్ని ప్రసాదించమని కోరుతూ డాక్టర్ నరేంద్రకు వ్రాసింది రాజేశ్వరి తన తండ్రి ఎవరో తెలుసుకోవాలని రాజేశ్వరి తపిస్తూంది. తల్లి చెప్పడానికి నిరాకరించింది. రాజేశ్వరి నిర్బంధించగా రాజేశ్వరి కాని, అతడు కాని మరణించేముందు తెలియజేయడానికి సమ్మతించింది తులసమ్మ. డాక్టర్ నరేంద్ర రాజేశ్వరి ప్రతిపాదన హృదయపూర్వకంగా అంగీకరించారు. తులసమ్మను వివాహం చేసుకొన్నాడు. రాజేశ్వరి మెడిసిన్ చదవడానికి కావలసిన డబ్బు ఆమె పేర బాంకులో వేశాడు. ఇప్పుడు తులసమ్మ పేరు మాణిక్యం. అయినా తల్లి వివాహంలో రాజేశ్వరిలో బాలా మార్పు తెచ్చింది, తండ్రి గురించిన ధ్యాస అధికమైంది ఆమెలో. నరేంద్రను రాజేశ్వరి 'డాడీ' అని పిలువలేకపోయినందుకు మాణిక్యం ఆమెను ద్వేషించసాగింది. నరేంద్ర ఇల్లు విడిచి వేరే ఉండడానికి నిశ్చయించింది రాజేశ్వరి. రాజారామ్ ట్రాన్స్‌ఫర్ అయ్యాడు. రాజేశ్వరి, సుశీల ఒక ఇల్లు తీసుకొని సహజీవనం ప్రారంభించారు. వైద్య విద్యార్థి శేఖర్ — వ్యభిచారుల వాడలలో తిరుగుతూ వెద్దపేరు తెచ్చుకొన్నవాడు— పట్ల ఆసక్తి కలిగింది రాజేశ్వరికి. కమల పెండ్లి నిశ్చయమైంది. సుశీల, కృష్ణమోహన్‌ను ప్రేమించింది. రక సంబంధినురాలి కోసం అన్వేషణ సాగిస్తున్నానని శేఖర్ చెప్పాడు రాజేశ్వరితో. అతడితో అనుబంధం పెంచుకొనే యత్నం ప్రారంభించింది. శేఖర్ తన కథ వివరించసాగాడు.

★

ఒక్క పైన మీద కూడా అధికారం లేని ఈ మగాణ్ణి చూచి రాజేశ్వరికి జాలివేసింది.

"బాబాయిగారూ! మీకు నెలనెలా జీతం వస్తుంది గదా! అందులో కొంత మీ ఖర్చు కుంచుకుని మిగతా పిన్నిగారికి ఇవ్వగూడదూ!"

"ఏమిటోలే, అమ్మా! మీ పిన్ని చాలా శక్తిమంతురాలు. ఒకటో తారీఖు నాడు ఐదికే వెళ్ళి పాడ్‌మాస్టర్ దగ్గర నా జీతం పుచ్చుకొని ఇంటి కొస్తుంటుంది. నేను సంతకం పెట్టడమే. అలా జీతం పుచ్చుకొని వెళుతూ వెళుతూ నా గురించి మాస్టర్లందరితో నానా మాటలంటుంది. నాకు సిగరెట్లు తప్ప ఇంకేం దురలవాటు లేదు, తల్లీ!"

"మరి పేకాడతారంట గదా?"

సన్నగా నవ్వి, "ఆడతానమ్మా! ఉబుసుపోకకు. డబ్బుపెట్టి ఇంతవర కాడలేదు" అన్నాడు.

రాజేశ్వరి జాలిగా చూచింది రఘురామయ్య వంక.

"అమ్మా! నీ కో సంగతి చెబుతాను. కోప్పడకు. ఈ పొట్లంలో ఒక చీర ఉంది. మా అమ్మ పేరున ఒక చీర ఇచ్చుకొందామని ఎన్నాళ్ళుగానో నా కుంది. అమ్మ అంటే దుర్గకు ఒళ్ళు మంట. అమ్మ బ్రతికి ఉన్నప్పుడే ఆమెను నానా హింస పెట్టింది. అమ్మ పోయాక కూడా అమ్మ పేరున ఒక చీర ఇద్దామంటే పడనీయదు. అందుకని అమ్మ పేరున ఈ చీర నీ కిద్దామని. ఏర్పాటు శుభ కార్యం చేసుకుంటున్నాను గదా? అయితే, ఈ సంగతి దుర్గకు తెలిస్తే నన్ను చంపుతుంది. ఇది తీసుకొని నే నిచ్చినట్లుమాత్రం దానికి చెప్పద్దు" అన్నాడు రఘురామయ్య.

"ఇకపోతే ఇలాంటి పనులంటే అసహ్యం. అదే దుర్గమ్మ ఇంట్లో తనకు చీర పెడితే సంతోషం తీసుకొని ఉండను.

"బాబాయిగారూ! నా కిలాంటి రహస్య వ్యవహారాలంటే అసహ్యం. మీ ఇంట్లో అందరి ఎదుటా ఈ చీరకె గుడ్డ పెట్టండి. సంతోషిస్తాను. కానీ, ఇలా రహస్యంగా, దొంగతనంగా తీసుకోను" అన్నది కఠినంగా రాజేశ్వరి.

రఘురామయ్య ముఖంలో బాధ నిండి ఉంది.

"అమ్మా! ఇది కమిషన్ కొట్టిన బాపతు కాదు. నా కష్టార్జితం. పిత్రార్జితం. తీసుకో, అమ్మా!"

రాజేశ్వరి విముఖంగా దూరంగా ఉన్న మంచం మీద కూర్చుంది, మౌనంగా.

రెండు మూడు క్షణాలు పాకెట్ చేత పట్టుకొని రాజేశ్వరి వంక చూశాడు. పాకెట్ టేబుల్ మీద ఉంచి పోబోయాడు.

"బాబాయిగారూ!" గర్జించింది రాజేశ్వరి.

ఉలిక్కిపడి ఆగాడు రఘురామయ్య.

రాజేశ్వరి చరలున మంచం మీద నుండి లేచి నీలం పాకెట్‌ను పట్టుకొని రఘురామయ్య చేతిలో పెట్టింది, దానిని అయిష్టంగానే తీసుకొని చంకలో పెట్టుకొని మెల్లగా పోతున్నాడు రఘురామయ్య.

"బాబాయిగారూ!" అన్నది రాజేశ్వరి.

గిరుక్కున వెనకకు తిరిగి సంతోషంగా తిరిగి వచ్చాడు రఘురామయ్య. రాజేశ్వరి తన పర్సులోనీ ఒక అరూపాయను రఘురామయ్య చేతిలో పెట్టింది.

ఆశ్చర్యంగా అర్థరూపాయను చేతిలోకి తీసుకొన్నాడు.

"రూపాయిన్నర పోను మిగతా అర్థరూపాయి." కర్కశంగా అంది రాజేశ్వరి.

"అమ్మా! ఆ అర్థరూపాయి పెట్టి పూలు కొనుక్కో గూడదా, తల్లీ? మా కమల పెట్టుకొనదనుకొంటాను."

రాజేశ్వరి మౌనంగా ఇంట్లోకి వెళ్ళిపోయింది.

రఘురామయ్య ఒక్క క్షణం ఆగి అర్థరూపాయిని చూచుకొంటూ మెల్లగా నడుచుకొని వెళ్ళిపోయినాడు.

రాజేశ్వరి మనస్సు ఆల్లకల్లోలం అయింది. 'పాపం! ఈ అమాయకుడి నవసరంగా నిందించాను. చిల్లర డబ్బుల దగ్గర కూడా భార్యను మోసగిస్తే రఘురామయ్యను చూస్తే అసహ్యం కలుగుతున్నది.

ఆడదానిచేతిలో కీలుబొమ్మలాగే తిరిగే రఘురామయ్యను చూచినా అసహ్యం పుడుతున్నది. ఆడదాన్ని ఏడిపించుకొని తినే మగాణ్ణి చూచినా అసహ్యం పుడుతున్నది.

తన కింకా ఈ పురుషద్వేషం వదలలేదా?

అయినా, రఘురామయ్యతో మెత్తగా, మృదువుగా మాట్లాడి ఉండవలసినది—ఆయన ఇచ్చిన చీర తీసుకోపోయినా' అనుకున్నది రాజేశ్వరి.

(వశేషం)

"తాతయ్యా!"

-గుడిసేవ సుందరరామయ్య



శూన్యంలోకి చూస్తూ పండుకున్న రంగయ్య ఉలిక్కి పడ్డాడు. ఎదురుగా గోపీ. నల్లటి నిక్కరు మీద తెల్లటి చొక్కా వేసుకున్నాడు. జేబులో ఓ చేతిని, నడుమ్మీద ఓ చేతిని పెట్టుకుని దర్జాగా నిలుచున్న గోపీని చూడగానే రంగయ్యకు ముచ్చట వేసింది. తను అంతరంగంలో ఎంతో సేపు నుంచి అనుభవిస్తున్న వ్యథను, బాధను కొన్ని క్షణాల పాటు మరిచిపోయాడు.

అదేకంగా గోపీ నైపు చూస్తూండి పోయాడు. నిగనిగలాడుతూ పేపర్ వెయిట్స్‌లా ఉన్న వాడి బుగ్గలు, రౌండ్ స్టాంపు లాంటి గుండ్రటి కళ్ళు, కొత్త ట్యులిప్ బాల్స్‌లా మెరిసిపోతున్న పళ్ళు పరప, పచ్చ లేబుల్లాంటి పొలభాగం, లక్కకంటె వల్లగా ఉన్న జుట్టు— కొత్త కాన్వాస్ సంచిలా ప్రకాశిస్తున్న వాడి ముఖానికి మరింత శోభను చేకూర్చాయి.

తన బీట్‌లో బట్టాడా చేయవలిసిన మనియార్డర్ల సంఖ్య దినదిన ప్రవర్ధమాన కావడంవల్ల ఆ బీట్ పోస్టుమాన్ ముఖం ఆనందంతో ఎలా వికసిస్తుందో సరిగ్గా రంగయ్య ముఖంకూడా గోపీని చూడగానే అలానే వికసించింది. ఆప్యాయంగా కుడి చేతిని తాచి గోపీని దగ్గరికి తీసుకున్నాడు.

"తాతయ్యా! టీ తాగావా?"

ఆ ప్రశ్న వినగానే రంగయ్య గుండె ఝల్లుమంది.

• • •

గోధూళి వేళ.

పశలంతా తరిలాలను, మనస్సులను ఆఫీసులకు అంకితం చేసి జిడ్డు ముఖాలతో తిరునంగా, నిస్సత్తువగా ఇంటి దారి పడుతున్నారు ఉద్యోగులు. అందమైన అమ్మాయిల అడుగు జాడల్లో నడుస్తూ అల్లరి చేస్తున్నారు కాలేజీ కుర్రాళ్ళు. రిక్షా రయిక్షా శాల్రీలు పెక్కుమిగా తంచినింగ్ వాక్‌కు బయల్దేరాయి. రోడ్డంతా సందడిగా ఉంది.

రంగయ్య గబగబా కాకీ సంచీ భుజాన తగిలించుకుని హెడ్ పోస్టాఫీసులోంచి బయట పడ్డాడు.

"రంగయ్య భాయ్! కాస్త చాయ్ తాగుదాం రా!" కొత్తగా పోస్టుమాన్‌గా జాయిన్ అయిన అక్బర్ పిలిచాడు.

"మేము హోటల్లో చాయ్ తాగను, భాయ్! ఇంటి కెళ్ళి మా కోడలు చేత్తో ఇచ్చిన తాయ్ తాగితే కాని నా ప్రాణం కుదుట పడదు."

"అదృష్టవంతుడివి భాయ్!" అంటూ అక్బర్ వెళ్ళిపోయాడు.

ఇంటికి రాగానే వరండాలో చెప్పులు విడిచి భుజాన ఉన్న సంచీని, దండెంమీద మేమ మడత కుర్చీలో కూర్చుండి పోయేవాడు తను. కోడలు ఓ చెంబులో నీళ్ళు తీసుకు వచ్చి, "కాళ్ళు, చేతులు కడుక్కోండి మామయ్యా!" అనేది. ఆమె అలా అనటమే తడవుగా తువ్వాలు తీసుకుని స్నానాల దొడ్డిలోకి వెళ్ళేవాడు తను. అక్కణ్ణుంచి వచ్చి కుర్చీలో నడుం వాల్చేసరికి కోడలు టీ కప్పుతో ప్రత్యక్షమయ్యేది.

"ఇది మరీ అలవాటై పోయిందమ్మా! నీవు ఈ ఇంట్లో అడుగు పెట్టిన దగ్గిరున్నుంచి నేను కొన్ని కొత్త అలవాట్లకు లోనై పోయానమ్మా! అందులో ఈ టీ తాగటం ఒకటి! స్ట్రీలు డబ్బాలో రోజూ ఏదో ఒక ఫలహారం ఆఫీసుకు తీసుకెళ్ళటం ఒకటి. ఇంకా . . ."

"ఇవన్నీ మంచి అలవాట్లే కదా, మామయ్యా! పొద్దున్నంతా వీధి వీధికీ తిరిగి ఉత్తరాలు శ్రద్ధగా మంచే మాటలా? అందుకనే మధ్యాహ్నం పూటకు ఫలహారం తీసుకెళ్ళటం నేర్చుకోమన్నాను. ఇక సాయంత్రం అలిసిపోయి నప్పుడు కాలట్టే టీ అలవాటు చేశాను."

"ఎప్పటికమ్మా! నీ చేత్తో ఇచ్చిన టీ తాగితే కాని నాకు ఒంట్లో సత్తువ రాదు!" అంటూ కప్పు అందుకునే వాడు తను.

కోడలు కాపరానికి వచ్చిన దగ్గిర నించీ తన కీది నిత్య దినచర్యే! నిజంగా కోడలు చూపిస్తున్న అభిమానం, ఆప్యాయత తనను మానసికంగా ఎంతో సంతృప్తి పరిచేవి.

"మీకు అన్ని విధాల పనర్యలు చేసే కోడల్నే తెచ్చుకున్నారుగా!" అని తన భార్య అంటూంటే తన కెంతో ఆనందంగా ఉండేది. అత్తా కోడ ళ్ళిద్దరూ స్వంత తల్లీ కూతుళ్ళలా మసలుకునేవారు. ఏ వాడూ వాళ్ళిద్దరి మధ్య మనస్పర్థలు రాలేదు. కోడలుకూడా పరాయి పిల్ల కాదు. కొంచెం దూరపు చుట్టరికమైనా, తనకు పరసుకు మేనకోడ లవుతుంది. తండ్రి లేని పిల్ల కదా అని జాలి పడి తన కొడుక్కి చేసుకున్నాడు. ఆమె అడుగు పెట్టిన వేళా విశేషం ఎలాంటిదో కాని, మరో రెండు నెలలకే తన కొడుక్కి బాంకులో మెసెంజరు ఉద్యోగం వచ్చింది. అయితే, ఆ ఉద్యోగం వాడికి రావటానికి తను చాలా కృషి చేశాడు. హెడ్ పోస్టు మాస్టర్‌గారి మేనల్లుడు తమ ఊళ్ళో బాంకు ఏజంటుగా వచ్చినప్పుడు తను మాస్టరుగారి ద్వారా ప్రయత్నం చేసి కొడుక్కి ఉద్యోగం వేయించాడు. వాడు ఉద్యోగంలో చేరాక తన కష్టాలన్నీ గట్టెక్కాయి.

అంతకు ముందు తను చేసిన అప్పులన్నీ తీరిపోయాయి. తన పెంకుటింటిని చిన్న డాబాగా మార్చాడు తను. అన్ని విధాల జీవితం సాఫీగా సాగిపోతుం దనుకున్న సమయంలో అనుకోకుండా..."తాతయ్యా! టీ తెచ్చాను." అన్న గోపీ మాటలు వినిపించగానే రంగయ్య మనస్సులోని 'గతం' రెక్కలు కొట్టుకుంటూ ఎగిరి పోయింది.

"బాబూ! టీ నువ్వు తెచ్చా వేమిట్రా?"

"అవును, తాతయ్యా! టీ తీసుకు రానా అని నే నడిగితే నువ్వు సమాధానం చెప్పలేదుగా! ఆకాశం లోకి చూస్తూ కళ్ళు మూసుకున్నావు. ఇక లాభం లేదని నేనే లోపలి కెళ్ళాను. అమ్మ నడిగితే నువ్వు టీ తాగకూడదంది. నేను పట్టు బట్టి నీ కోసం టీ తెచ్చాను, తాతయ్యా!"

"అమ్మకు కోపం తెప్పించకూడదు, గోపీ!"

"నువ్వు ముందు టీ తాగు, తాతయ్యా!" అంటూ టీ కప్పును రంగయ్య చేతికి అందించాడు.

మెల్లగా లేచి వణుకుతున్న చేత్తో టీ కప్పు అందుకున్నాడు.

"నిజంగా నువ్వు టీ తాగకూడదా, తాతయ్యా!"

మనమడి ప్రశ్నకు ఏం సమాధానం చెప్పాలో తెలియక మౌనంగా టీ చప్పరించాడు రంగయ్య.

• • •

ఆ రాత్రి రంగయ్యకు నిద్ర పట్టలేదు. 'గతం' మళ్ళీ మనస్సు మీద వాలింది.

సాఫీగా సాగిపోతున్న తన జీవితం తన భార్య మరణంతో అనుకోని మలుపు తిరిగింది. కష్టాలన్నీ కాళ్ళల్లా చెట్టు మీద కూర్చుని ఎదురు చూస్తుంటాయి. ఒక కాకి కిందకు వచ్చి వాలితే చాలు, అన్నీ రివ్వున వస్తాయి. భార్య పోయాక తన ఆరోగ్యం దెబ్బ తింది. కొడుక్కి చేతి ఊరు బదిలీ అయింది. ఈడు వచ్చిన కూతురికి పెళ్ళి చేయవలసి వచ్చింది. కూతుర్ని అత్తవారింటికి సాగనంపే సరికి మళ్ళీ అప్పు నెత్తిమీద పడింది. ప్రావిడెంటు ఫండులోను తీసుకుని పాడి పశువులను కొని పాల వ్యాపారం మొదలెట్టాడు తను ఇంటి దగ్గిర. అందుకు తనేమీ బాధ పడలేదు. తనకు నౌకరీ దొరికి ఉండకపోతే ఈ కుల వృత్తి ఎటూ తప్పేది కాదుగా అని మనస్సు లోనే పరి పెట్టుకుని పాల వ్యాపారాన్ని వృద్ధి చేశాడు తను. అప్పులన్నీ తీరాక కొడుకు మళ్ళీ తమ ఊరికి బదిలీ చేయించుకున్నాడు. కొడుకు మళ్ళీ ఇంటికి రావటంతో తనకు కొండంత బలం వచ్చింది. నెల చేతులంతా తెచ్చి కోడలికే ఇచ్చేవాడు తను. తనకు ఏ ఇబ్బంది లేకుండా వాళ్ళే ఇంటి పనులు చూసుకునే వాళ్ళు. వాళ్ళకి భయపడి పాడి పశువుల్ని అమ్మేద్దా మన్నాడు తను. కాని, కోడలు ఒప్పుకోలేదు గదా, మరో మంచి మాంచి గేదెను కొనిపించింది. ఆ గేద